**31వ వసంతంలోకి**

# చురకలు

**కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల**

మంగళవారం 17 ఫిబ్రవరి 2026 పేజీలు : 8

### హుజురాబాద్, జమ్మికుంట

## రెండు మున్సిపల్ చైర్మన్ పదవుల్లోనూ కాంగ్రెస్సే

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ కామెంట్స్**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఫిబ్రవరి 16 :** హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ పదవుల్ని కాంగ్రెస్ పార్టీనే కైవసం చేసుకుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం అయన విలేకరులతో మాట్లాడుతూ.. హుజురాబాద్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించి హుజురాబాద్ చరిత్రలోనే మొట్టమొదటిసారి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుందన్నారు. అలాగే జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీకి, బి ఆర్ ఎస్ కు కూడా మెజారిటీ రాలేదని బి ఆర్ ఎస్ పార్టీ ఇండిపెండెంట్ అభ్యర్థికి మద్దతు ఇచ్చిందని, నిజానికి అతను కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు అని అన్నారు. హుజురాబాద్- -2లో

# జీవన్ రెడ్డిని ఒంటరి చేయడమే ఎమ్మెల్యే లక్ష్యమా..?

- ఇంకా ఎంతకాలం ఈ వేధింపులు..?
- జగిత్యాల కాంగ్రెస్ పై ఎమ్మెల్యేకు పవర్ ఆఫ్ అటార్నీ రాసిచ్చారా...?
- పార్టీ ఫిరాయిస్తేనే అభివృద్ధి జరుగుతుందా....
- కాంగ్రెస్ పాలనలో బిఆర్ఎస్ నాయకుల ఆధిపత్యం ఏమిటి..?
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఆధిపత్యం కింద పనిచేయాలనా...?
- తనను ఎందుకు మానసిక క్షోభకు గురి చేస్తున్నారు..
- పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నా...! జీవన్‌రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 16 :** తనను ఒంటరి చేయడమే ఎమ్మెల్యే లక్ష్యమా అని, ఇంకా ఎంతకాలం ఈ వేధింపులు కొనసాగుతాయని, జగిత్యాల కాంగ్రెస్ పై ఎమ్మెల్యేకు పవర్ ఆఫ్ అటార్నీ రాసిచ్చారా అని, పార్టీ కోసం పని చేసిన వారికి పదవి ఇవ్వాలని తాను ప్రతిపాదించానని, పార్టీ ఫిరాయిస్తేనే అభివృద్ధి జరుగుతుందా అని, కాంగ్రెస్ పాలనలో బిఆర్ఎస్ నాయకుల ఆధిపత్యం ఏమిటని, తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఆధిపత్యం కింద పనిచేయాలనా, తనను ఎందుకు ఇంత మానసిక క్షోభకు గురి చేస్తున్నారని, పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నానని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ఆధిక్యం ప్రదర్శిస్తున్నారని, కాంగ్రెస్ కు సంబంధం లేని బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ జోక్యంతో మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలు తమ హక్కులు కోల్పోయారని, విధిలేని పరిస్థితిలో స్వతంత్రులుగా బరిలో నిలిచారని, వారికి ప్రచారం నిర్వహించానన్నారు. జగిత్యాల మున్సిపాలిటీ ఎన్నికల్లో 23 మంది బీ ఫాం మీద గెలిచారని, మరో ఇద్దరి ఎంఐఎం సభ్యుల మద్దతు ఉందని, ఎమ్మెల్యే ప్రతిపాదించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేసి స్వతంత్రులు 9 మంది గెలిచారన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికి పదవి ఇవ్వాలని, అవకాశవాదులకు అవకాశం ఇవ్వవద్దని, ఏవిధమైన బేరసారాలకు పాల్పడకూడదని పేర్కొన్నానని, పార్టీకి కట్టుబడి ఉన్నామని స్పష్టంగా పేర్కొన్నాప్పటికీ అయిన ఎమ్మెల్యే మరో నలుగురును క్యాంపుకు తరలించారన్నారు. ప్రభుత్వం మారినా.. గెలిసిన ఓడినా పార్టీ కోసం పని చేసిన వారికి పదవి ఇవ్వాలని కోరానని, చైర్ పర్సన్ పదవి కోసం మాత్రమే ప్రతిపాదన చేశానని, వైస్ చైర్పర్సన్ నియామకం గురించి చర్చించలేదన్నారు. జగిత్యాల మున్సిపాలిటీ చైర్పర్సన్ కు వ్యక్తిగతంగా వ్యతిరేకత కాదని, పార్టీని కోసం పని చేసిన వారికి కేటాయించాలని కోరానన్నారు. జనవరి 25న ఎమ్మెల్యే సంజయ్ ను సమీండ్ల శ్రీనివాస్ × కలిస్తే, ఆయనకు బిఫామ్ ఇచ్చారని, పార్టీని నమ్ముకున్న వారికి కాకుండా వలస వాదులకు చైర్పర్సన్ పదవి ఇవ్వడం ఏవిధంగా జీర్ణించుకోవాలని ప్రశ్నించారు.బి-ఫామ్ ఇవ్వడమే సరికాదంటే చైర్పర్సన్ పదవి కట్టబెట్టడం కార్యకర్తలను తీవ్ర మనోవేదనకు గురి చేస్తోందన్నారు. గాంధీ భవన్లో ప్రకటించిన బి ఫామ్ ఇచ్చి లాక్కున్నారని,ఎమ్మెల్యే సారధ్యంలో కొనసాగుతునే పార్టీలో ఉండండి అనే విధంగా పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు గౌరవించాలని, జగిత్యాలలో సంజయ్ కు కాంగ్రెస్ పవర్ ఆఫ్ అట్టర్నీ రాసిచ్చిరా అని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల -2లో

## ఎమ్మెల్యే సంజయ్ వర్గానికే అధిష్టానం ఆశీస్సులు



**-జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా సమీండ్ల వాణి, వైస్ చైర్ పర్సన్ గా జీనత్ పర్వీన్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 16 :** జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం ఎవరు దక్కించుకుంటారో అనే ఉహాగానాలకు తెరపడింది. సోమవారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసి నామినేషన్ల పత్రాలను సీల్డ్ కవర్లో పంపింది. సోమవారం జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ప్రత్యేకాధికారి మదన్ మోహన్ ఆధ్వర్యంలో జగిత్యాల



మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ల ఎన్నిక నిర్వహించారు. -2లో

## పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక

- ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతే విజయోత్సవాలు.
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 16 :** ధర్మపురి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచన మేరకు అభ్యర్థుల ఎంపిక జరిగినట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సోమవారం ధర్మపురి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు మంత్రి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి ప్రజలు తనపై విశ్వాసంతో 15 వార్డుల్లో 15 మంది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారన్నారు. 2009 నుండి గెలిచిన ఓడిన నియోజక వర్గంలోనే ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అయ్యానని మంత్రి తెలిపారు. ధర్మపురి మున్సిపల్ చైర్మన్ పదవి కోసం ఇద్దరు అభ్యర్థులు పోటీ పడ్డారని మంత్రి తెలిపారు. ఇందులో సంఘనభట్ల దినేష్ సంతోషి, వేముల నాగలక్ష్మి లు పోటీ పడగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజ నిర్ణయంతో వేముల నాగలక్ష్మి ధర్మపురి మున్సిపల్ చైర్మన్ గా, ఇందారపు రామన్నను వైస్ చైర్మన్ గా ఎంపిక చేసినట్లు మంత్రి వివరించారు. మొదటి రెండు సంవత్సరాలు ధర్మపురి మున్సిపల్ చైర్మన్ గా నాగలక్ష్మి తర్వాతి మూడు సంవత్సరాలు -2లో

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన చైర్ పర్సన్



**చురకలు విలేకరి,జగిత్యాల,ఫిబ్రవరి 16 :** జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన సమీండ్ల వాణి శ్రీనివాస్ సోమవారం పట్టణంలోని మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజెంగి నందయ్యలను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తనను జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నుకోవడానికి సహకరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**-కనుల పండువగా శివపార్వతుల కళ్యాణం,రథోత్సవ వేడుకలు**



**చురకలు విలేఖరి పెగడపల్లి,ఫిబ్రవరి 16 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారం రాత్రి నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం భక్తులను ఆకట్టుకుంది. సోమవారం స్వామివారి ఊరేగింపు,రథోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు.జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది.

## హుజురాబాద్, జమ్మికుంట
## రెండు మున్సిపల్ చైర్మన్ పదవుల్లోనూ కాంగ్రెస్సే

**మొదటి పేజీ తరువాయి...** ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికల్లో తమకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, నియోజకవర్గానికి ప్రచారం కోసం వచ్చిన జూబిలీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు అయన కృతజ్ఞతలు తెలిపారు.

## పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే

సంఘనభట్ల సంతోషిని చైర్మన్ గా కొనసాగుతారని మంత్రి వివరించారు. మున్సిపల్ చైర్మన్ పదవి కోసం పోటీ పడిన సంఘనభట్ల దినేష్ సంతోషికి త్వరలోనే రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చి వారి గౌరవాన్ని కాపాడతానని మంత్రి హామీ ఇచ్చారు. కష్ట కాలంలో పార్టీకి, తనకు వ్యక్తిగతంగా చేసిన సేవలు మరువలేని మంత్రి అన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక చేసినట్లు మంత్రి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా పట్టణంలో ఎలాంటి విజయోత్సవాలు నిర్వహించమని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను 60 రోజుల్లో నెరవేర్చిన అనంతరం విజయోత్సవాలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. కొత్తగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు వారి వారి వార్డులో ఓటర్లను కలిసి కృతజ్ఞతలు తెలపాలని మంత్రి సూచించారు.

# జీవన్ రెడ్డిని ఒంటరి చేయడమే ఎమ్మెల్యే లక్ష్యమా..?

**మొదటి పేజీ తరువాయి...** అనుభవిస్తూ ఎంతకాలం కొనసాగుతానని, బిఆర్ ఎస్ ఎమ్మెల్యే ఆధిపత్యంలో కాంగ్రెస్ పార్టీ లో కొనసాగాలా అని ఆవేదన వ్యక్తం చేశారు. వలసవాదులను తమ నెత్తిమీద రుద్దడం ఏమిటని, తమ ఆత్మ గౌరవం ఏమి కావాలని,జగిత్యాలలో కాంగ్రెస్ జెండా ఎగురవేశామని సంబురా పడాలా..?, చొక్కారావు ఆధ్వర్యంలో తాను కాంగ్రెస్ లో చేరానని, ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్ మాది అంటున్నారని,మరి 20ఏళ్లు ఎక్కడ ఉన్నారని, మమల్ని ఎందుకు గోస పోసుకుంటున్నారని ప్రశ్నించారు. అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి చేయడం తప్పు కాదని, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అని చెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని ప్రశ్నించారు. ఒక రాజకీయ పార్టీ నుండి ఎంపికై, ఇంకో రాజకీయ పార్టీ లో జోక్యం చేసుకోవడం, అంటకగటం ఏమిటన్నారు. జగిత్యాల రాజకీయాలతో రాజ్యంగంలో 10 షెడ్యూల్లో మరో ఆర్టికల్ చేర్చాల్సిన అవసరం ఉన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఈ అవమానాలు ఎంతకాలం భరించాలని, 15 వార్డులో స్వతంత్ర అభ్యర్థిని నిలబెట్టి, యూత్ కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారని, ఎమ్మెల్యే పుణ్యమా అని.. బి ఫామ్ తీసుకున్న వారికి ప్రచారం చేయలేకపోయానని, ఆను ప్రచారం చేస్తే ఇంకా కొన్ని సీటు్ల గెలిచే వారిమని, ప్రచారం చేయలేకపోవడంతో ఎంతో మానసికంగా క్షోభ అనుభవించానని, తాను కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఎక్కడా మాట్లాడలేదన్నారు. ఈ వేధింపులు ఇప్పటితో ముగిసేవి కావని, ఏమైనా ఎమ్మెల్యే ఉన్నంత కాలం ఉంటాయన్నారు. వైస్ చైర్పర్సన్కు చైర్పర్సన్ పదవి ఇస్తే సంతోషించేవాడినని, జీవన్ రెడ్డిని ఒంటరిని చేయడమే ఎమ్మెల్యే లక్ష్యంగా కనపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కాళ్లల్లో కట్టె అడ్డం పెట్టి మా హక్కులు కొల్లగొడుతున్నారని, అభివృది ధ్ని అడ్డుకుంటున్నారని విమర్శించారు.

# ఎమ్మెల్యే సంజయ్ వర్గానికే అధిష్టానం ఆశీస్సులు

**మొదటి పేజీ తరువాయి....** కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన 23 మందికి విప్ జారీ చేశారు. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి కాంగ్రెస్ పార్టీ నుండి సమీండ్ల వాణి శ్రీనివాస్, బిజెపి నుండి కొండ అరుణ లక్ష్మన్ లు నామినేషన్లు దాఖలు చేయగా, అధికారులు ఎన్నిక నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి సమీండ్ల వాణి శ్రీనివాస్ ను 27వ వార్డు కౌన్సిలర్ జుంబర్తి గంగలక్ష్మి బలపర్చగా, 18వ వార్డు కౌన్సిలర్ కూతరు శేఖర్ ప్రతిపాదించారు. చైర్ పర్సన్ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి సమీండ్ల వాణి శ్రీనివాస్ కు 39 మంది మద్దతు తెలుపగా, అందులో 22 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, 2 ఎంఐఎం కౌన్సిలర్లు, 14 మంది స్వతంత్రులు, ముగ్గురు బిజెపి రెబల్ కౌన్సిలర్లు ఉన్నారు. అయితే బిఆర్ఎస్ నుండి గెలిచిన నలుగురు కౌన్సిలర్లతో పాటు ఒ కాంగ్రెస్ కౌన్సిలర్ సైతం చైర్పర్సన్ ఎన్నికలో ఓటు వేయలేదు. బిజెపి అభ్యర్థి కొండ అరుణ లక్ష్మణ్ కు కేవలం ఐదుగురు సభ్యులు మాత్రమే మద్దతు తెలుపడంతో అధికారులు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా సమీండ్ల వాణి శ్రీనివాస్ ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం వైస్ చైర్ పర్సన్ పదవికి కాంగ్రెస్ నుండి జీనత్ పర్వీన్ మునీరొద్దీన్ నామినేషన్ దాఖలు చేయగా, 20వ వార్డు కౌన్సిలర్ కూతురు రాజేష్ ప్రతిపాదించగా, 17వ వార్డు కౌన్సిలర్ ఖాజా కమలోద్దీన్ బలపర్చారు. వైస్ చైర్ పర్సన్ పదవికి ఎవరు పోటీలో లేకపోవడంతో జీనత్ పర్వీన్ వైస్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. సమీండ్ల వాణి శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ జీనత్ పర్వీన్లకు ధృవీకరణ పత్రాలు అందించారు.

# ఇయ్యాళ్ల సంబరాల పూలదండలు... ఉన్నాయి ముందు సమస్యల గండాలు

**చురకలు ప్రతినిధి,కమాన్ పూర్ , పెద్దపల్లి జిల్లా:**ఇయ్యాళ్ల సంబరాల పూలదండలు... ఉన్నాయి ముందు సమస్యల గండాలు సత్తన్న.... లచ్చన్న రెండు మూడు రోజులనుంచి... మాటలు లేవు ముచ్చట్లు లేవు... లచ్చన్న... సత్తన్నా నిన్న మొన్నటిదాకా కార్పొరేషన్ మున్సిపల్.. ఎన్నికల గోల.. ఓడెటోడు ఓడిండు.. గెలిచినోడు గెలిచింద్రు.. కార్పొరేటర్లు ఎక్కువ గెలిసినోళ్లు... కార్పొరేషన్ మున్సిపల్.. చైర్మన్లు మేయర్ డిప్యూటీ మేయర్.. వైస్ చైర్మన్ లను.. చేసుకుండ్లు. సత్య ప్రమాణ.. స్వీకారం చేసి... కార్పొరేషన్ మున్సిపల్ పరిపాలన సీట్లళ్లో గూసుండ్లు.. సత్తన్న... ఇప్పుడు కార్పొరేషన్ మేయర్లు మున్సిపల్ చైర్మన్లు పలకవర్గాలు.. పరిపాలన పగ్గాలు... చేపట్టిండ్లు.. ఇక రేపటి నుంచి... ఆఫీసులళ్ల.. ఏసీ రూములళ్ల.. కూసిండి.. పదవిలో ఖుషి గా.. ఉంటారే.. లచ్చన్న.... అబ్బ... నీ దిమాకు.. మస్తు పని చేస్తుందే.... సత్తన్నా.. గియాల్ల.. కార్పొరేషన్ మున్సిపల్... సీట్ల కూసున్న మేయర్ చైర్మన్ పాలకవర్గ సభ్యులకు.. కంటిమీద కునుకు లేకుండా.. ఏ గల్లీకి వెళ్లినా.. ఓట్లేసిన కుటుంబాలు... రోజు క్షణం క్షణం... ఎదుర్కొంటున్న.. సమస్యలు చెప్పుతరు.... గయ్యి ఇనాలే..... అయి పరిష్కరించాలె.... సత్తన్న.... కార్పొరేషన్ మున్సిపల్.. ఇలాకలో ఉన్న గల్లీలల్ల... ఏముంటాయే.. లచ్చన్న.., సత్తన్న.. కార్పొరేషన్.. ఏ డివిజన్ కి వెళ్ళినా... మున్సిపల్ గల్లిల్లో ఏ వార్డుకు వెళ్లినా... మురికి కాలువలు సక్కగా లేక... ఎక్కడికక్కడ... చెత్తా చెదారంతో నిండి.... గబ్బు వాసన... పుట్లకు.. పుట్లు దోమలు పుట్టుకొచ్చి... జనాల మీద పడి... కుట్టుతుంటే... తీరొక్క జ్వరం అచ్చి... పెద్ద దావకానకు.. పోయేందుకు... పైసల్ లేక.. సావవట్టిరి... పైసలు ఉన్నోడు... పెద్ద దవఖానకు పోయి... బతికి రావట్టి.. ఏ గల్లీల చూసిన.. చెత్త కుప్పలు... పెద్దగా పెరిగిన పిచ్చి మొక్కలు... గుంపుల గుంపుల.... కుక్కలు పందులు... చచ్చిన జంతువుల కళేబరాలను.. చెత్త కుప్పల్లో.. మురికి కాలువల్లో... వేయడంతో... కార్పొరేషన్.. మునిసిపల్.. పాలించే పాలకుల... గల్లీల.. గబ్బు.. జబ్బులు రాకుండా. చూడాల్సిన బాధ్యత... రేపటి నుంచి.. కార్పొరేషన్.. మున్సిపల్... పాలకవర్గాల.. పనితీరుకు.... ప్రధాన సవాల్ గా ఉంది.. గి దానిపై... పరిపాలన కుర్చీలలో కూర్చున్న సార్లు... సవాలుకు ఎట్లా.. ఎట్లా జవాబు అయితరో... చూడాలే.. మరో ముచ్చట తోటి.. రేపు కలుద్దాం...

# సీల్డ్ కవర్లో మారిన వైస్ చైర్మన్ అభ్యర్థి పేరు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 16 :** సిరిసిల్ల మున్సిపల్ ప్రమాణస్వీకారంలో హైడ్రామా జరిగింది.కేటీఆర్ ప్రకటించిన పేరు మాయమై సీల్డ్ కవర్లో మరో నేత పేరు రావడంతో ఉద్రిక్తత నెలకొంది రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇవాళ జరిగిన మున్సిపల్ పాలకవర్గ ప్రమాణ స్వీకరోత్సవం తీవ్ర ఉద్రిక్తత తకు దారితీసింది, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన పేరుకు సీల్డ్ కవర్లో వచ్చిన పేరు మారడంతో పార్టీ శ్రేణులు ఒక్కసారిగా బగ్గుమన్నారు, సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి కోసం పార్టీ సీనియర్ నాయకుడు బుర్ర నారాయణ గౌడ్ పేరును కేటీఆర్ స్వయంగా ఇటీవలే ఖరారు చేసి ప్రకటించారు దీంతో ఆయన అనుచరులు సిరిసిల్ల పట్టణంలో నిషేధ ఆజ్ఞలు ఉన్నప్పటికీ అభిమానులు సంబరాలు చేసుకున్నారు అయితే ప్రమాణ స్వీకారం సమయానికి వచ్చిన సీల్డ్ కవర్ ను అధికారులు విప్పి ఛూడగా అందులో చైర్మన్ గా జిందం కళాచక్రపాణి, వైస్ చైర్మన్గా దార్ల సందీప్ పేరు ఉండడంతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు అందరూ ఒక్కసారిగా అవాక్కయ్యారు అయితే తమ నాయకుడి పేరును వైస్ చేర్మెన్ గా మొదట ప్రకటించి తీరా ఎన్నిక సమయంలో మార్చడంపై బుర్ర నారాయణ గౌడ్ తో పాటు ఆయన వర్గీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.జిందం చక్రపాణి తో నమ్మించి గొంతు కోశారని నారాయణ గౌడ్ ఆగ్రహించారు తనను మోసం చేశారని అన్యాయం చేశారని రాజ్యం ఎటు పోతుందని కులాల పిచ్చి మతాల పిచ్చి బంద్ చేయండి ఇతర కులాల వారు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయలేదా అని ఆయన ప్రశ్నించారు, కడుపు మండుతుంది 36 మాట్లాడతా సారీ అంటే అయిపోతాదా అని ఆగ్రహించారు,ఇంకా ఎంత మందిని బలి చేస్తారు కవర్లో పేరు ఎట్లా మారుతది? ఇదేం అద్దిస్తానం అని నారాయణ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణితో మున్సిపల్ కార్యాలయంలోనే అసహనం వ్యక్తం చేశారు,

# వెంకటాపూర్‌లో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

**-జోరుగా ఎడ్లబండ్ల పోటీలు**



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,ఫిబ్రవరి 16 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం వెంకటాపూర్ గ్రామ స్వయంభూ కట్ట రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులపాటు మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ప్రతియేడులాగే సోమవారం ఎడ్లబండ్ల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఉత్సాహంగా సాగిన ఈపోటీల్లో చుట్టుపక్కల గ్రామాల రైతులు ఎడ్లబండ్లతో ఉత్సాహంగా పాల్గొన్నారు. భారీ సంఖ్యలో జనం ఈ పోటీలను తిలకించిడానికి రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగామారాయి. ప్రతి శివరాత్రి ఉత్సవాలసందర్భంగా ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించడం వల్ల ఐకమత్యం పెరుగుతుందని తెలిపారు. రైతన్నల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఇలాంటి పోటీలను ప్రోత్సహించడం సంతోషమని పేర్కొన్నారు. అనంతరం ప్రథమ విజేత నేరెళ్ళనరేష్‌గౌడ్ వెనుగుమట్ల,రెండవ విజేత షేక్ బాష్ మియా తిరుమలాపూర్,మూడవ విజేత వోడ్నాల మారుతి శ్రీరకుంట లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్లం శ్రీనివాస్,ఆలయ కమిటీ చైర్మన్ అల్లం జగదీష్,వార్డ్ సభ్యులు,స్థానిక నాయకులు,యూత్ సభ్యులు, రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్‌గా వేముల నాగలక్ష్మి

**-కౌన్సిల్ సభ్యులకు విప్ జారీ**
**-సీల్డ్ కవర్లో చైర్ పర్సన్ నామినేషన్**
**-ఎన్నికలలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 16 :** ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఐదవ వార్డు సభ్యురాలు వేముల నాగలక్ష్మి ని కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేయగా సభ్యులు బలపరిచి ఎన్నుకున్నారు. ఉదయం ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన కౌన్సిలర్ల చేత జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ ప్రమాణ స్వీకారం చేయించారు. అందరూ సభ్యులు తెలుగులో ప్రమాణ స్వీకారం చేయగా 12వ వార్డు సభ్యురాలు చుక్క సంధ్య ఇంగ్లీషులో ప్రమాణ స్వీకారం చేసింది. అనంతరం చైర్ పర్సన్ ఎన్నిక ఆర్డిఓ మధుసూదన్ నిర్వహించారు. అధిష్టానం నుండి చైర్మన్ ఎంపిక చేస్తూ సీల్డ్ కవర్లో వేముల నాగలక్ష్మి పేరును ప్రతిపాదిస్తూ బీఫామ్ అందజేశారు. అనంతరం సభ్యులకు విప్ జారీ అయినట్లు ఆర్డీవో మధుసూదన్ సభ్యులకు తెలియజేశారు. చైర్ పర్సన్ గా వేముల నాగలక్ష్మి ని 15వ వార్డు కౌన్సిలర్ వజ్జల లక్ష్మణ్ ప్రతిపాదించగా 7వ వార్డు కౌన్సిలర్ అయ్యోరి వేణుగోపాల్ బలపరిచారు. అదే విధంగా వైస్ చైర్మన్ నాలుగో వార్డు కౌన్సిలర్ కొమ్మిరెల్లి పవన్ కుమార్ ప్రతిపాదించగా ఏడవ వార్డు కౌన్సిలర్ వాంకుడోత్ విజయకుమార్ బలపరిచారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఇందరపు రామన్న లచే ప్రమాణస్వీకారం చేశారు. ఎంపిక పూర్తి వరకు మంత్రి అడ్లూరి ప్రక్రియలో పాల్గొన్నారు. ఎన్నికైన చైర్ పర్సన్, వైస్ చైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# రాయికల్ మున్సిపల్ చైర్మన్‌గా కట్కం రవి

**-వైస్ చైర్పర్సన్ గా తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి**
**-బిఆర్ఎస్,కాంగ్రెస్ కలయికతో చైర్మన్ పీఠం కైవసం**








**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 16 :** రాయికల్ మున్సిపల్ పీఠాన్ని బిఆర్ఎస్ అభ్యర్థి కట్కం రవి కైవసం చేసుకున్నారు. రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి జడ్పీ సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది. ఇట్టి ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థిగా కట్కం రవీందర్ బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ దాఖాలు ని,తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి ప్రపోజల్ చేయగా, ఎలిగేటి లతిక బల పరచింది. భాజపా నుంచి కల్లెడ ధర్మపురి నీ కునారపు మానస ప్రతిపాదించగా,తోపారపు ప్రశాంతి బల పరిచారు. ఇద్దరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయగాకాంగ్రెస్, బి ఆర్ ఎస్ సభ్యులతో పాటు స్వతంత్ర అభ్యర్థి తో కలిపి 7గురు మద్దతు ఇవ్వడంతో కట్కం రవీందర్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్మన్ అభ్యర్థిగా బిఆర్ఎస్ నుంచి తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయగా, అదే పార్టీ అభ్యర్థి ఎలిగేటి లతిక ప్రపోజల్ చేయగా,కట్కం రవీందర్ బలపరిచారు. అలాగే బీజేపీ నుండి పుర్రె శ్రీధర్ వైస్ చైర్మన్ గా నామినేషన్ వేయగా, కూనార పు మానస ప్రపోజ్ చేసారు. తోపారపు ప్రశాంతి బలపరిచింది. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల తోపాటు స్వతంత్ర అభ్యర్థి అందరూ ఏడుగురు మద్దతు తెలపడంతో సౌజన్య శ్రీధర్ రెడ్డి వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు అభ్యర్థులకు చేతులు ఎత్తి మద్దతు తెలిపే పద్ధతి ధ్వారా ఎన్నికలు నిర్వహించినట్లు ఎన్నికల అధికారి గౌతమ్ రెడ్డి తెలిపారు. అనంతరం సభ్యులతో ప్రమాణ స్వేకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు గా గెలిచినా అభ్యర్థులు ప్రజలకు అందుబాటు లో ఉండి సేవా చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, మేనేజర్ వెంకటి, జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్, ఎస్సై సుధీర్ రావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముక్తేశ్వర స్వామి రథోత్సవం



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,ఫిబ్రవరి 16 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామ ముక్తేశ్వర స్వామి ఆలయంలో మూడురోజుల పాటు జరిగిన శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి ఉత్సవ విగ్రహాలతో ఘనంగా రథోత్సవాన్ని నిర్వహించారు. అందంగా అలంకరించిన రథోత్సవంలో శివ పార్వతుల ఉత్సవ మూర్థులను ఆశీనులను చేసి గ్రామంలో ఊరేగింపుగా వెళ్లగా ప్రజలు దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 20వరకే పత్తి కొనుగోళ్లు

**చురకలు, విలేఖరి,వెల్గటూర్, ఫిబ్రవరి 16 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మార్కెట్ కమిటి పరిధిలోని కొత్తపేట శాత్తవాహన జీన్నింగ్,ప్రెస్సింగ్ మిల్‌లో ఈనెల 20శుక్రవారం వరకు మాత్రమే పత్తి కొనుగోళ్లు జరుపనున్నట్లు శనివారం నుండి సీసీఐ పత్తికొ నుగోళ్లు నిలిపివేస్తున్నట్లు వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి తెలిపారు. సీసీఐ వరంగల్ బ్రాంచ్ నిర్ణయం మేరకు పత్తి విక్రయించడానికి స్లాట్ బుకింగ్ ముగుస్తుందని, ఈ విషయాన్ని రైతులు గమనిం చి సహకరించాలని కోరారు.

## జిల్లా బిజెపి అధ్యక్షుడి నివాసంపై కార్యకర్తల దాడి

**-అత్యధికంగా 10 సీట్లు గెలిచిన చైర్మన్ పీఠం చేజారిందని కౌన్సిలర్ల ఆగ్రహం**

**-విప్పు ధిక్కరించిన కౌన్సిలర్ చెట్లపల్లి మీనాపై బిజెపి వేటు**

**చురకలు విలేకరి,మెట్‌పల్లి,ఫిబ్రవరి 16 :** మెట్‌పల్లి మున్సిపాలిటీలో ఇటీవలే జరిగిన ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధికంగా 10 సీట్లు కైవసం చేసుకొని చైర్మన్ పీఠం × దక్కించుకోవాలని బిజెపి కౌన్సిలర్లు ఆశించారు. అయితే సోమవారం జరిగిన మున్సిపల్ ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో బిజెపి పార్టీకి చెందిన కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్ పార్టీ విప్పు ధిక్కరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలుపడంతో కాంగ్రెస్ అభ్యర్థి మైలారపు లింబాద్రి చైర్మన్గా ఎన్నికయ్యారు. దీంతో ఆగ్రహానికి లోనైన బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పట్టణంలోని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు నివాసానికి చేరుకొని దాడికి పాల్పడ్డారు. యాదగిరి బాబు తనయుడు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

**విప్పు ధిక్కరించిన కౌన్సిలర్ చెట్లపల్లి మీనాపై బిజెపి వేటు...**

మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా బిజెపి విప్పు ధిక్కరించిన కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్ పై పార్టీ అధిష్టానం సస్పెషన్ వేటు వేసింది. చైర్మన్ ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్ ఓటు వేయడంతోనే కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించినట్లు తెలిసింది. దీంతో పార్టీ అధిష్టానం కౌన్సిలర్ చెట్లపల్లి మీనా, ఆమె భర్త చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షల వెల్లువ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 16 :** జగిత్యాల మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా ఎన్నికైన సమీండ్ల వాణి శ్రీనివాస్ ను సోమవారం కౌన్సిలర్ అరవ లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాభివృద్ధి,మౌలిక వసతుల కల్పన,ప్రజా సమస్యల పరిష్కారం లో పాలకవర్గం సమన్వయంతో పని చేయాలని సూచించారు. నూతన పాలకవర్గం పట్టణాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మెట్‌పల్లి మున్సిపాలిటీపై హస్తం జెండా

**-మున్సిపాలిటీలో మొట్టమొదటి మహారాజుగా లింబాద్రి సరికొత్త రికార్డ్..**
**-బీజేపీ మద్దతుతో కాంగ్రెస్ అనూహ్య విజయం**
**-చైర్మన్ పీఠాన్ని మలుపు తిప్పిన బిజెపి కౌన్సిలర్ ఓటు**
**-పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా మద్దతు లభించిందా..? లేక విప్ జారీ చేశారా..?**
**-మున్సిపల్ అభివృద్ధిపై ఆశలు**





**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఫిబ్రవరి 16 :** మెట్ పల్లి రాజకీయాల్లో ఉత్కంఠకు తెరపడింది.గత కొన్ని రోజులుగా సాగుతున్న క్యాంపు రాజకీయాలు,వ్యూహ ప్రతివ్యూహాల మధ్య మెట్పల్లి మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.అనూహ్య పరిణామాల మధ్య బీజేపీ కౌన్సిలర్ మద్దతు తెలపడంతో కాంగ్రెస్ అభ్యర్థులు చైర్మన్,వైస్ చైర్మన్ పీఠాలను అధిరోహించారు.మున్సిపల్ చైర్మన్‌గా మైలారపు లింబాద్రి,వైస్ చైర్మన్‌గా ఓంకారి నవీన్ ఎన్నికయ్యారు. స్పష్టమైన మెజారిటీలేని స్థితిలో,చివరి నిమిషం వరకు ఉత్కంఠ కొనసాగినప్పటికీ, మైలారపు లింబాద్రి వ్యూహాత్మకంగా వ్యవహరించి చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్నారు.

**మలుపు తిప్పిన బీజేపీ కౌన్సిలర్ ఓటు..**

ఈ ఎన్నికల్లో బీజేపీ కౌన్సిలర్ చెట్లపెల్లి మీన సుఖేందర్ గౌడ్ మద్దతు నిర్ణాయకంగా మారింది. సంఖ్యాబలం తక్కువగా ఉన్న తరుణంలో ఆమె కాంగ్రెస్కు ఓటు వేయడం అటు బీజేపీ నాయకులతో పాటు ఇటు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. స్వల్ప మెజారిటీ లోటును ఇతర వర్గాల మద్దతుతో భర్తీ చేసింది.పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా మద్దతు లభించిందా.? విప్ జారీ అయ్యిందా.? అనే అంశాలపై ఆ పార్టీలో అంతర్గత విచారణ జరిగే అవకాశం ఉంది. బీజేపీ కౌన్సిలర్ వైఖరిపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయా అన్నది కొద్దీ రోజులు వేచి చూడాలి. క్యాంపు రాజకీయాలు, ఉత్కంఠ భరిత ఓటింగ్ ముగియడంతో మెట్పల్లిలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. అభివృద్ధి మంత్రంతో ముందుకు వెళ్తామని కొత్త పాలకవర్గం హామీ ఇచ్చింది. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. కానీ కొన్ని మార్పులు మాత్రం చరిత్రలో నిలిచిపోతాయి. మెట్పల్లి మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు చైర్మన్ పీఠం అంటే అది కేవలం మహిళలకే సొంతం అనే ఒక అలిఖిత నియమంలా సాగింది. కానీ, ఆ రికార్డును తిరగరాస్తూ మైలారపు లింబాద్రి మున్సిపల్ చరిత్రలో మొట్టమొదటి పురుష చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి సంచలనం సృష్టించారు. మెట్పల్లి మున్సిపల్ చరిత్రను ఒకసారి పరిశీలిస్తే, ఇక్కడ పాలనా పగ్గాలు ఎప్పుడూ మహిళల చేతుల్లోనే ఉన్నాయి. వరుసగా మహిళలే చైర్పర్సన్లుగా ఎన్నికవుతూ వస్తున్న తరుణంలో, ఈసారి ఆ రికార్డు బద్ధలైంది. మగజాతి ఆణిముత్యంగా కార్యకర్తలు, అభిమానులు పిలుచుకునే మైలారపు లింబాద్రి ఈ పీఠాన్ని అధిరోహించడం విశేషం.. లింబాద్రి ఎన్నికతో మెట్పల్లి మున్సిపాలిటీలో కొత్త శకం మొదలైందని స్థానికులు భావిస్తున్నారు. పట్టణ సమస్యల పరిష్కారంలోనూ, మౌలిక సదుపాయాల కల్పనలోనూ ఆయన తనదైన శైలిలో దూసుకుపోతారని ప్రజలు ఆశిస్తున్నారు. చరిత్రను తిరగరాసిన ఈ ఆణిముత్యం భవిష్యత్తులో మెట్పల్లిని ఏ స్థాయికి తీసుకెళ్తారో చూడాలని పట్టణ ప్రజలు అంటున్నారు.

# దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**-పెగడపల్లి మండల కేంద్రంలో ధ్యాన శివుని విగ్రహాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి**
**-మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్**
**-సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన**



**చురకలు విలేఖరి పెగడపల్లి, ఫిబ్రవరి 16 :** దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ఉత్సవాలలో భాగంగా సోమవారం మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆలయాన్ని సందర్శించి, ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్వ కుంభంతో స్వాగతం పలికారు.ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను సత్కరించి,స్వామి వారి చిత్రపటాన్ని,తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు మంత్రికి అందించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**ధ్యాన శివుని విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి**

నందగిరి గ్రామానికి చెందిన విగ్రహ దాత గాజుల గంగ మల్లేశం సహకారంతో పెగడపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ దగ్గరలో ఏర్పాటు చేసిన ధ్యాన శివుని విగ్రహాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ సోమవారం ఆవిష్కరించారు.అనంతరం మండల కేంద్రంలో ఆవుల శ్రీనివాస్ నిర్వహిస్తున్న పాన్ షాపును మంత్రి సందర్శించి కాసేపు ముచ్చటించారు. తమలపాకుతో ఆవుల శ్రీనివాస్ తయారు చేసిన పాన్ ను మంత్రి ఆస్వాదించాడు.

**సంతు సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన**

పెగడపల్లి మండలంలోని రాజారాంపల్లి తండాలో శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని, మహా శివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని, భక్తి భావాన్ని పెంపొందించే పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రామచంద్రం, ఉపాధ్యక్షులు గర్వందుల శేఖర్ గౌడ్, కట్ల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచులు ఒరుగల అరుణ, మ్యాక శ్రీవాణి – సుధాకర్ రెడ్డి, వెల్మ బలరాం రెడ్డి, మోకెనపల్లి గోపాల్, రమేష్ నాయక్, ఉప సర్పంచులు ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, బత్తుల ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కదారి తిరుపతి, బండారి శ్రీనివాస్, ముంజ మధుకర్ గౌడ్, శ్రీరాం అంజయ్య, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సాంబశివ ఆలయంలో మంత్రి అడ్లూరి పూజలు



**చురకలు విలేకరి,ధర్మపురి,ఫిబ్రవరి 16 :** ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో గల శ్రీసాంబశి ఆలయంలో,బుగ్గారం మండలంలోని సాంబశివ నాగేశ్వర ఆలయాల్లో సోమవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా,ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటి సభ్యులు, స్థానిక నాయకులు,ఆలయాల అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

**చురకలు విలేకరి, బీర్పూర్, ఫిబ్రవరి 16 :** బీర్పూర్ మండలంలోని నర్సింహులపల్లె గ్రామ సర్పంచ్ ఎడ్ల సృజన సుశిన్, గ్రామ యువసేన సభ్యులతో కలసి సోమవారం గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో సినీ హీరో అర్జున్ సందడి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 16 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీనివాస థియేటర్ లో ప్రముఖ సినీ హీరో అర్జున్ మరియు అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ నటించి సీతా పయనం చిత్రం ప్రదర్శింప బడుతున్న సందర్భంగా మ్యాట్నీ షో టైంలో థియేటర్‌ను సందర్శించి ప్రేక్షకులతో సినిమాను వీక్షించారు.తాను తన కుమార్తె నటించిన సీతా పయనం అందరూ చూసి ఆదరించాలని కోరారు.థియేటర్లో హీరో అర్జున్‌తో ఫోటోలు దిగేందుకు ప్రేక్షకులు పోటీ పడ్డారు.థియేటర్‌లో హీరో అర్జున్‌తో కాసేపు సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో థియేటర్ మేనేజర్ జీవన్,కళాశ్రీ అధినేత గుండేటి రాజు,గంగాధర్ అర్జున్‌ను సన్మానించారు.

## కళాకారులకు సన్మానం



**చురకలు విలేకరి,జగిత్యాల,ఫిబ్రవరి 16 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఐదుగురు ఒగ్గు కళాకారులు ఇటీవల ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించారు. గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారులు దేశ రాజధానిలో ప్రదర్శన ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఒగ్గు కళాకారులు దీకొండ రాయమల్లు, రాజశేఖర్, రాము,రాజు,అరవింద్, సర్పంచ్ రాజం పోశవ్వ, ఉప సర్పంచ్ లింగయ్య, రాజం తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నారుల నృత్యాలు అభినందనీయం





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 16 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలో శ్రీశ్రీ చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తిరస కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శన అభినందనీయమని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి,మాజీ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కమాన్‌పూర్ మార్కెట్ ఏరియాలో ఆదివారం రాత్రి నిర్వహించిన ఉత్సవాలు భక్తి,సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచాయి. ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో సాగి స్థానికులను ఆకట్టుకున్నాయి.పవిత్ర వేడుకలలో భాగంగా ఆర్కెస్ట్రా భక్తి గీతాలతో సభను పరవశింపజేసింది.శ్రీ శారద నృత్య కళాపీఠం ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అదేవిధంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన ఆధ్యాత్మిక,సాంస్కృతిక నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.చిన్నారుల భావవ్యక్తీకరణ, లయబద్ధత,వేదికపై ఆత్మవిశ్వాసం సభలో చప్పట్ల వర్షం కురిపించింది. శివతాండవ నృత్యాలు ఆధ్యాత్మిక పరవశాన్ని కలిగించాయి.యువసేన ఏర్పాటుచేసిన భారీ ఎల్ఈడి స్క్రీన్ కార్యక్రమాలకు ప్రత్యేక శోభను తెచ్చింది .వేదికపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,ప్రత్యేక ప్రసంగాలు,భక్తి ప్రదర్శనలు కుటుంబ సమేతంగా హాజరైన ప్రజలను ఆకట్టుకున్నాయి.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా ఇలాంటి వైభవమైన ఉత్సవాలు నిర్వహించడం యువసేన ప్రత్యేకతగా మారిందని, సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, సాంస్కృతిక అవగాహన పెంపొందించడమే లక్ష్యమని యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యువసేన వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్ మరియు ఉపాధ్యక్షులు కొత్తపల్లి సతీష్ , గుంజపడుగు నరేష్ మరియు యువసేన నాయకులు అలాగే వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# రామగుండం మేయర్‌గా మహంకాళి స్వామి

## -డిప్యూటీ మేయర్‌గా పాతిపెల్లి ఎల్లయ్య





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (గోదావరిఖని) ఫిబ్రవరి 16 :** రామగుండం మున్సిపల్ పీఠంపై మేయర్‌గా 46వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా గెలిచిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహంకాళి స్వామి రామగుండం మేయర్ గా ను ఎన్నుకున్నారు. స్థానిక రామగుండం కార్పొరేషన్ లో జిల్లా పరిషత్ సీఈఓ నరేంద్ర ఆధ్వర్యంలో ఎన్నిక కొనసాగింది. 57 డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన పాతిపెల్లి ఎల్లయ్యను డిప్యూటీ మేయర్గా ఎన్నుకున్నారు. రామగుండంలో 60 డివిజన్లకు గాను కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లో విజయం సాధించగా కాంగ్రెస్ పార్టీకి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ చెందిన 6 గురు కార్పొరేటర్లు మద్దతునిస్తూ కాంగ్రెస్లో చేరారు. అదేవిధంగా భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు కాంగ్రెస్ల చేరడంతో మొత్తం కాంగ్రెస్ బలం 47 కు చేరుకుంది.. అదేవిధంగా ఎన్నిక కార్యక్రమంలో సిపిఐ పార్టీకి చెందిన అభ్యర్థి ఒకరు, బిజెపి పార్టీకి చెందిన అభ్యర్థి ఒకరు, మరొకరు స్వతంత్ర అభ్యర్థి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన 11 మంది కార్పొరేటర్లు ఎన్నిక కార్యక్రమానికి హాజరు కాలేదు.కాంగ్రెస్ పార్టీకి ఎక్స్ అఫీషియస్ రామగుండం ఎమ్మెల్యే ఓటును కలుపుకొని మొత్తంగా 50 మంది కాంగ్రెస్ బలం పెరిగింది.రెండున్నర దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలలో క్రియాశీలకంగా పని చేస్తూ పార్టీని వీడకుండా ముందుకు సాగిన మహంకాళి స్వామికే రామగుండం మేయర్ గా అవకాశం లభించింది.

**అభివృద్ధిలో రామగుండము అగ్రస్థానంలో నిలుపుతా....**

**రామగుండం నూతన మేయర్ మహంకాళి స్వామి**

రామగుండం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని అభివృద్ధిలో రామగుండం కార్పొరేషన్ అగ్రస్థానంలో నిలుపుతానని నూతనంగా ఎన్నికైన రామగుండం మేయర్ మహంకాళి స్వామి స్పష్టం చేశారు. రామగుండం ఎమ్మెల్యే సహకారంతో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చెప్పారు. కార్పొరేషన్ పరిధిలో పరిపాలన అంతా కూడా పారదర్శకంగా జరుగుతోందని మహంకాళి స్వామి నొక్కి చెప్పారు. తనపై నమ్మకంతో మేయర్ గా ఎన్నుకున్న పార్టీ అధిష్టానానికి, సహకరించిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ కు, తోటి కార్పొరేటర్లకు మహంకాళి స్వామి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 16 :** పాలకుర్తి మండలం భామల నాయక్ తండలో గిరిజనుల ఆరాధ్య దైవమైనటువంటి సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు .భామ్లా నాయక్ తండా గ్రామంలో మాజీ సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో, గ్రామస్తుల సమక్షంలో ప్రతి ఏడూ చేసుకొనే విధంగా ఈ సంవత్సరం కూడా సంతు శ్రీ సేవాలాల్ జయంతి ఉత్సవాలు,భోగ్ బండారుకార్యక్రమం నిర్వహించడంజరిగింది.సేవాలాల్ఆశీస్సులు గ్రామ ప్రజలపై పాడి పంట సల్లంగా చూడాలని గ్రామస్తులందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామ పెద్ద సారయ్యా చేతుల మీదుగా భోగ్ బండారు కార్యక్రమాన్ని గ్రామస్తులు ఏ ప్రస్తుత వార్డ్ మంబర్ ల సమక్షంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు లినిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామవార్డు మెంబర్లు,రాజేష్, రాజేశ్వరి,యమున,మంజుల పెద్దలు,వాసురాంమాజీ సింగల్ విండో డైరెక్టర్ సమ్మయ్యా,మూడ్ రమేష్, చందర్, మంగిత్య,జూంకి లాల్,గట్టయ్య,మాజీ వార్డ్ సభ్యులు లు సమ్మక్క సన్నీ,సామ్యూల్ జైపాల్,సమ్మయ్య,సతీష్,రాజేష్ శ్రీరామ్,తిరుపతి,కేనా, బాలు, తదితరులు మహిళల పాల్గొనడంజరిగింది.

## యువత క్రీడల్లో రాణించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 16 :** యువత క్రీడల్లో రాణించాలి అని కమాన్ పూర్ మండలం పెంచికలపేట గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అయిలవైన మల్లేష్ అన్నారు. పెంచికల్పేట గ్రామంలో ఆదివారం రాత్రి శివరాత్రి సందర్భంగా సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటు చేశారు.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పిడుగు రాజు,విష్ణు,రాఖీ పెగడపల్లి,ఇరుగురాల శ్రీధర్ ఆధ్వర్యంలో ఐలవేని మల్లేష్ టోర్నమెంట్ స్పాన్సర్‌గా వ్యవహరించిన నైట్ సర్కిల్ క్రికెట్ టోర్నీలో విజేతలుగా పిడుగు రాజు కెప్టెన్‌గా వ్యవహరించిన టీం అనవేన మహేష్,అనవేన రవి,కుంభం మధు,కలవేన ప్రశాంత్,ధబ్బేట శేషు,అనవేన రవి మొదటి విజేతలుగా, మరియు రాఖీ పెగడపల్లి కెప్టెన్ గా వ్యవహరించిన టీం ఇరుగురాల శ్రీధర్,రోహిత్, చక్రి,బానేశ్,అనవేన వేణు,మనోహర్,పల్లె ఈశ్వర్ రన్నరప్ విజేతలుగా నిలిచారు. టోర్నీలో గెలిచిన విజేతలకు టోర్నీ స్పాన్సర్‌గా వ్యవహరించిన ఐలవేన మల్లేష్ మనీ ప్రైజ్ అమౌంట్‌తో పాటు ట్రోఫీలు అందచేసి కృతజ్ఞతలు తెలియచేశారు. అలాగే టోర్నీలో పాల్గొన్న టీం సభ్యులు అందరు మరియు నిర్వాహులు ఇటువంటి టోర్నీకి స్పాన్సర్‌గా వ్యవహరించి యువతను క్రీడాకారులను ప్రోత్సహించినందుకు ఐలవేన మల్లేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు.

## అటల్ బిహారి వాజ్ పేయి సేవ రత్న అవార్డుకు ఎంపిక




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 16 :** రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన పరంకుశం శ్రీనివాసు చారిని అటల్ బిహారి వాజ్ పేయి సేవారత్న సమాన్ 2026 కు ఎంపిక చేశారు.అమ్మ ఫౌండేషన్ ద్వారా ఎన్నో ప్రజా ఉపయోగకరమైన పనులను చేయడంతో ఆయనను ప్రత్యేకంగా సోషల్ వర్క్ కింద ఈ అవార్డుకు ఎంపిక చేశారు.ఆయన ఈనెల 28న హైదరాబాదులో ఈ అవార్డును ఎంఎస్ఎంబి గవర్నర్ ఆఫ్ ఇండియా ప్రదీప్ శర్మ చేతుల మీదుగా అందుకోవడం జరుగుతుంది.ఈయన ఎంపిక పట్ల పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ పటేల్,నాయకులు గంట వెంకటరమణారెడ్డి, కాటసత్యం, ముత్యాల శ్రీనివాస్, మొల్మూరి శ్రీనివాస్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# మంథని' మున్సి'పీఠంపై ఆశీనులైన చైర్మన్ ,వైస్ చైర్మన్

**-మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి చేస్తాం**

**-చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ , వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 16 :** మంథని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించిన విషయం తెలిసిందే.మొత్తం మున్సిపల్ పరిధిలో 13 వార్డులు ఉండగా 11 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగుర వేసింది.సోమవారం మంథని ఆర్డీవో సురేష్ మున్సిపల్ కార్యాలయంలో నూతన పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు.మంథని మున్సిపల్ చైర్మన్‌గా వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా ముస్కుల సహేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు

**మంథని మున్సిపల్ చైర్మన్‌గా వోడ్నాల శ్రీనివాస్**



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నమ్మిన అనుచరుల లో ఒకరు వోడ్నాల శ్రీనివాస్.మంథని మున్సిపల్ పరిధిలోని 11వ కౌన్సిలర్ గా ఆయన విజయం సాధించారు. గతంలో ఆయన మంథని సర్పంచ్‌గా విశిష్టమైన సేవలు అందించారు. వోడ్నాల శ్రీనివాస్‌ను చైర్మన్‌గా 4వ వార్డు కౌన్సిలర్ మద్దికట్ల స్రవంతి, 9వ వార్డు కౌన్సిలర్ మారుపాక నిహారిక ప్రతిపాదించారు.మిగతా కాంగ్రెస్ కౌన్సిలర్లు బలపరిచారు.



**వైస్‌చైర్మన్‌గా ముస్కుల సహేందర్ రెడ్డి**

యువ న్యాయవాది ముస్కుల సహేందర్ మంథని మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ముస్కుల కుటుంబం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు నుంచి ప్రస్తుత మంత్రి శ్రీధర్‌బాబు వరకు కాంగ్రెస్ పార్టీలోనే విశిష్టమైన సేవలందించారు. న్యాయవాది,ఉన్నత విద్యావంతుడు సహేందర్ రెడ్డి వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయడంతో న్యాయవాదులంతా హర్షం వ్యక్తం చేశారు.సహేందర్ రెడ్డిని ఒకటో వాటి కౌన్సిలర్ కుర్ర లింగయ్య,10వార్డు కౌన్సిలర్ పెంటరి రాజేందర్ ప్రతిపాదిం చగా మిగతా కాంగ్రెస్ కౌన్సిలర్లు బలపరిచారు.

**మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి చేస్తాం**

నూతనంగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గం మాట్లాడుతూ... రాష్ట్ర మంత్రి బుద్ధిల శ్రీధర్ బాబు సహకారంతో మంథని మున్సిపాలిటీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ముందు ఉంటామని వారు తెలిపారు. మున్సిపల్ లో ఆవగింజంత అవినీతి తావివ్వకుండా పరిపాలన అందిస్తామని వారు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వంలో ప్రతి అర్హుడిని గుర్తిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అందించడమే ధ్యేయంగా ముందుకెళ్తామని వారు పేర్కొన్నారు.

# కన్నుల పండుగగా శివ పార్వతుల కళ్యాణం

**-లడ్డు వేలంపాట వేయగా 13వేలకు దక్కించుకున్న నాగపురి శ్రీనివాస్**

**-ఆదిదంపదలకు పట్టు వస్త్రాలను సమర్పించుకున్న సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి**






**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 16 :** ఎల్లారెడ్డిపేట మండలంలో శివాలయాలలో శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా ఆదివారం జరిగాయి.ఆది దంపతులు అయిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పురాతన శివాలయ ఆలయాల ప్రాంగణంలో కన్నుల పండువగా నిర్వహించారు.ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ రాచర్ల హనుమాన్ల శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీశ్రవణ్ శర్మ రాచర్ల దయానంద్ శర్మలు,స్వామి వారికి కళ్యాణ వేడుకలు ఘనంగా జరిపించారు.కళ్యాణ వేడుకలను తిలకించుటకు గ్రామానికి చెందిన మహిళలు అధికంగా పాల్గొన్నారు. శివరాత్రి సందర్భంగా గ్రామస్తులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఉపవాస దీక్ష పరులు పురాతన శివలింగంపై జలం తెచ్చి అభిషేకం చేశారు ప్రత్యేక పూజలు చేశారు,ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్త జనానికి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు,శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు గుండయ్యశర్మ ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా శివలింగానికి ప్రత్యేక పూజలు పంచామృత అభిషేకం నిర్వహించారు, భక్తులు పాల్గొన్నారు.

**నారాయణపూర్‌లో శివ కళ్యాణం లో లడ్డు వేలం.. 13 వేలకు దక్కించుకున్న భక్తుడు**

ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్‌లో శివపార్వతుల కళ్యాణాన్ని ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ వేణుగోపాలచార్యులు ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆదివారం అర్ధరాత్రి.లడ్డు వేలంపాట నిర్వహిం చారు.వేములవాడ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన శివాలయంలో శివపార్వతుల కళ్యాణమనంతరం వేములవాడ నుండి వచ్చిన పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించు కున్నారు లడ్డూను వేలం వేయగా వేలం పాటలో నాగపురి శ్రీనివాస్ లడ్డును 13వేలకు దక్కించుకున్నారు.నాలుగు రోజుల క్రితం మహాశివరాత్రి సందర్భం గా మహిళా భక్తులు నారాయణపూర్ శివాలయం నుండి వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానం వరకు పాదయాత్ర చేయగా వారిని ఆలయ కమిటీ వారు సన్మానించారు అనంతరం ఇటీవల కాలంలో గ్రామానికి చెందిన శివరామకృష్ణ భజన మండలి పలు అవార్డులు తీసుకోగా వారిని కూడా సన్మానించారు అనంతరం భక్తులకు సిరా ప్రసాదం అరటి పండ్లు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళల భక్తులు ప్రజాప్రతి నిధులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. బొప్పాపూర్ లో రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని కేశవ స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది ఆది దేవతలైన శివపార్వతులకు పట్టు వస్త్రాలను సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాసరెడ్డిలు సమర్పించుకున్నారు,

**శివ పరాశక్తి పీఠంలో రుద్రాక్షలతో శివాభిషేకం.**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని శివపరాశక్తి పీఠంలో శివరాత్రి రోజున పీఠంలోనీ శివ లింగానికి రుద్రాక్షలతో విశేష అభిషేకం జరిగింది.పీఠంలో నిర్వహించిన శివ రాత్రి వేడుకల్లో అధికంగా భక్తులు పాల్గొనగా పీఠాధిపతి మహోహర్ రాజు గురూజీ భక్తులందరికీ రుద్రాక్షలు ఉచితంగా అందించి శివ లింగానికి అభిషేకం జరిపించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.భక్తి శ్రద్ధలతో రుద్రాక్షలతో శివుడికి అభిషేకం చేసుకున్న భక్తులు శివానుగ్రహానికి పాత్రులు అయ్యారు.



## ఘనంగా స్వామివారి మాస కళ్యాణం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 16 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివారహ స్వామి వారి మాస కళ్యాణం సోమవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు రామానుజ చార్యులు వేదమంత్రాలు మధ్య శ్రీ ఆదివార స్వామి మాస కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున భక్తులు హాజరై స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## పుచ్చకాయతో శివలింగాన్ని చెక్కిన కార్వింగ్ కళాకారుడు అనిల్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట పిబ్రవరి 16 :** పుచ్చకాయపై శివలింగాన్ని ప్రముఖ కార్వింగ్ కళాకారుడు వి6విలేఖరి శ్యామంతల అనిల్ తీర్చిదిద్దాడు.. ప్రతి శివరాత్రి సందర్భంగా పరమశివుని ఆకృతులు పుచ్చకాయలపై కార్వింగ్ చేసి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పురాతన శివాలయంలో అర్చకులకు అందజేయడం జరుగుతుందని అనిల్ పేర్కొన్నారు.కేవలం 10 నిమిషాలలో పుచ్చకాయపై శివలింగం ఆకృతిని చెక్కడం జరిగిందని పేర్కొన్నారు.

## ఘనంగా ఎస్ఎస్ కేబుల్ విలేఖరి పెళ్ళిరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 16 :** ఎల్లారెడ్డిపేట మండల ఎస్ ఎస్ కేబుల్ విలేఖరి కందుకూరి రవి దంపతులకు స్థానిక జర్నలిస్ట్‌లు ఘనంగా 14వ పెళ్ళిరోజు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్వింగ్ కళాకారుడు అనిల్‌కుమార్ వాటర్ మేలూన్‌తో ప్రత్యేకంగా చూడముచ్చటగా తయారుచేసిన కేక్‌ను కట్ చేసి రవి దంపతులకు తినిపించి పెళ్ళిరోజు సందర్భంగా జర్నలిస్ట్‌లు రవి దంపతులకు పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలిపారు.నిండు నూరేళ్లు మరేన్నో పెళ్ళిరోజులు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.పెళ్ళి రోజు వేడుకల్లో సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్ రెడ్డి,కోండల్లేపు జగదీష్,శ్రీ రామోజీ శేఖర్, కట్టేల బాబు,శ్యామంతుల అనిల్ కుమార్,రవికాంత్ గౌడ్,చంద్ర మోహాన్ రెడ్డి, తదితరులు పాల్గోని రవి దంపతులకు పెళ్ళి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిజెపికి మేయర్ పదవి దక్కడానికి కారణం ఎమ్మెల్యే గంగులనే

**-బిజెపి.. బీఆర్ఎస్ ఫెవికాల్ బంధం నేటి ఫలితంతో బహిర్గతమైంది**
**-హైకమాండ్ ఆదేశాలతో కాంగ్రెస్ అభ్యర్థులకు ఎంఐఎం మద్దతునిచ్చింది**
**-4గురు ఎంఐఎం కార్పొరేటర్లు 40మంది కార్పొరేటర్లతో సమానం**
**-రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గెలిచిన.. ఓడిన డివిజన్లను బాధ్యతతో అభివృద్ధి చేస్తాం**
**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**




**కరీంనగర్, ఫిబ్రవరి 16 :** బిజెపి కరీంనగర్ బలపడటానికి, బిఆర్ఎస్ కు సంబంధించిన కార్పొరేటర్ లను ఎన్నికల ముందు బిజెపిలోకి పంపించి, బిజెపికి నగర మేయర్ పదవి దక్కడానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరోక్షంగా సహకరించారని, మేయర్ పదవి బిజెపికి దక్కడానికి కారణం బండి సంజయ్ ఘనత ఏమి లేదని, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకారం వల్లనే సాధ్యమైందని, బిజెపి, బిఆర్ఎస్ ఫెవికాల్ బంధం, నేటి మేయర్ ఎన్నికకు సంబంధించిన అంశంతో నగరప్రజల ఎదుట బహిర్గతమైందని,ఈ లోపాయ కారి ఒప్పందాలు, చీకటి పొత్తులు కరీంనగర్ చరిత్రలో చీకటి రోజు అని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మేయర్ ఎన్నిక అనంతరం సోమవారం ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడారు. స్వలాభం కోసం, రాజకీయ అవసరాల కోసం, కోట్లాది రూపాయలను వెనుక నుంచి తీసుకొని, కరీంనగర్ ప్రజల భవిష్యత్తును బిజెపికి, బిఆర్ఎస్ పార్టీ తాకట్టు పెట్టిందని ఆరోపించారు. మేయర్ కావడానికి కాంగ్రెస్ పార్టీతో క్యాంపు రాజకీయాలు చేసి తీరా సమయానికి బిజెపి మంత్రి బండి సంజయ్ ముందు ఎమ్మెల్యే గంగుల మౌనం వహించి మోకరిల్లడం బిఆర్ఎస్, బిజెపి కుట్ర రాజకీయాలను నగర ప్రజలు గ్రహించాలన్నారు. మేయర్ పదవికి సంబంధించి ఓటింగ్లో తటస్థంగా ఉండి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీకి సంబంధించిన ముస్లిం మహిళా కార్పొరేటర్ పేరును ప్రతిపాదించగానే ఆగ మేఘాల మీద బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు లేచి వెళ్లిపోవడం చూస్తుంటే బిజెపి కంటే ముస్లింలకు అత్యంత ప్రమాదకరం బిఆర్ఎస్ పార్టీని కనిపిస్తుందని అర్థం చేసుకోవచ్చన్నారు. బిఆర్ఎస్ పార్టీ అవలంబించిన విధానం ముస్లిం మహిళా కార్పొరేటర్ ను ఘోరంగా అవమానించడమేనని చెప్పారు. బిజెపికి, బీఆర్ఎస్ మద్దతునిచ్చిన తీరును చూస్తుంటే ఇది ప్రజాస్వామ్యంలో చీకటి రోజుని అభివర్ణించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం హై కమాండ్ ఆదేశాలతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులకు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థులకు మాత్రమే, ఎంఐఎం పార్టీ నలుగురు కార్పొరేటర్లు మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు. నలుగురు కార్పొరేటర్లు ఎంఐఎం పార్టీలో ఉన్నామని కృంగిపోమని, 40 మంది కార్పొరేటర్లకు సమానంగా నగరవ్యాప్తంగా దళిత, బిసి, ముస్లిం డివిజన్ల అభివృద్ధికై పని చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గెలిచిన ఓడిన డివిజన్లను అలుపెరగకుండా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించుకొని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కార్పొరేటర్లు ఆతిన, మాజిద్ హుస్సేన్, ఇబ్రహీం, మొహిసిన్ మోహియొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్గా జింద్రం కళా చక్రపాణి ఏకగ్రీవం

**-వైస్ ప్రెసిడెంట్గా దార్ల సందీప్**
**-మూడవ వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ జిందం కళ చక్రపాణి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 16 :** సిరిసిల్ల మున్సిపాలిటీలో కొత్త పాలకవర్గం సోమవారం ఏర్పాటయింది సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్గా జిందం కళాచక్రపాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అలాగే వైచైర్మనుగా దార్ల సందీప్ బాధ్యతలు స్వీకరించారు మున్సిపల్ కార్యాలయం లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కౌన్సిలర్ల సమక్షంలో ఎన్నిక ప్రక్రియ పూర్తయింది కొత్తగా ఎన్నికైన చైర్పర్సన్ జిందం కళాచక్రపాణి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని పట్టణంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా రహదారుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆమె పేర్కొన్నారు.మున్సిపల్ చైర్మన్గా జిందన్ కళా చక్రపాణి వరుసగా రెండోసారి బాధితలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనని మూడోవార్డు ప్రజలు గెలిపించినందుకు మొదటగా ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.తన చైర్మన్ పదవికి సహకరించిన తోటి 27మంది కౌన్సిలర్లకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.తనను నమ్మి బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజుల్లో గతంలో కంటే ఎక్కువగా అభివృద్ధి పనులు చేస్తూ సిరిసిల్ల పట్టణంలోని 39 వార్డులను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చురకలు ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు.

# సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ ఫిబ్రవరి 16 :** తనను కార్పొరేటర్ గా గెలుపుకు సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 18వ వార్డ్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి అన్నారు. సోమవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఠాగూర్ 18వ వార్డు



కార్పొరేటర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారిచ్చిన బలంతోనే తాను ముందుకు వెళ్లి వారి ఆశీస్సులతో ఓటర్ల దీవెనతో గెలుపొందడం జరిగిందని అన్నారు. అలాగే తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు.ఈ గెలుపు రామగుండం కార్పొరేషన్లోని 18వ వార్డ్ ప్రజలకు అంకితం ఇస్తున్నామని పేర్కొన్నారు. మీరు గెలిపించినందుకు మీ ఆశయాల ను ఆశలను వమ్ము చేయకుండా అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి తీరుస్తానని చక్రపాణి పేర్కొన్నారు. తనకు సహకరించిన పాత్రికేయ సోదరులకు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు అని స్పష్టం చేశారు.

# సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**-సర్పంచ్ అంగోతు రవి నాయక్**
**-బంజారా సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు**
**-సేవాలాల్ మహారాజ్ ఆశయాలు మనందరికీ ఆదర్శం**
**-సేవాలాల్ పై అపరిమిత భక్తి**
**- పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ (అంతర్గాం) ఫిబ్రవరి 16 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టిటిఎస్ అంతర్గాంలో సద్గురు శ్రీ సంపత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు సర్పంచ్ అంగోత్ రవి నాయక్ జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి పోలీస్ అధికారి డిసిపి రామ్ రెడ్డి హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి మాట్లాడుతూ హిందు ధర్మానికి, బంజారా సమాజ అభివృద్ధి కోసం జన్మించిన మహానుభావుడు, బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ అని ఆయన చిత్రపటానికి పూలమాలలు పెట్టి నివాళులు అర్పించారు. సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడుస్తూ భక్తిని ప్రదర్శించారు. అలాగే సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవమే కాక, వారి సంక్షేమం, అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు. బంజారా సమాజానికి ఆయన చేసిన సేవ దేవునితో సమానం. ఆయన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన మహనీయుడు అని తెలిపారు. అనంతరం అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను మనందరం ఆదర్శంగా తీసుకోవడం, ఆయన బోధనలను మన జీవితంలో అనుసరించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఆయన చూపిన మార్గాన్ని మనం పాటిస్తే సమాజం అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. అనంతరం మహిళలు వారి సాంప్రదాయాలకు అనుగుణంగా పాటలు పాడుతూ నృత్య ప్రదర్శన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంగోత్ రవి నాయక్, పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్, ఎంపీడీవో గాంధీరావుపేట తిరుపతి, ఎంపీ ఓ బైరి వేణుమాధవ్, గిద్ద వార్ సడెంక శ్రీమాన్, బామ్లా నాయక్ తండ సర్పంచ్ బాదావత్ అంజి నాయక్,అంగోత్ సూరి నాయక్, తోరియా నాయక్, శ్రీనివాస్, లాల్ నాయక్, మోతిలాల్ నాయక్,భూక్యా శంకర్ నాయక్, ఇస్లావత్ రాజు నాయక్, అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, సురేష్ నాయక్ , వినోద్ నాయక్ , రాజేష్ నాయక్ , శంకర్ నాయక్ , కార్తీక్ నాయక్ , నరేష్ నాయక్ , పవన్ నాయక్ , అనిల్ నాయక్, వాగు నాయక్ , రమేష్ నాయక్,టీటీఎస్ అంతర్గాం, బ్రాహ్మణపల్లి లంబాడీ తండా బంజారా యూత్, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుండి శిక్షణ తరగతులు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ ఫిబ్రవరి 16 :** కమాన్పూర్ మండలంలోని తొమ్మిది గ్రామపంచాయతీలో గెలుపొందిన ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులకు శిక్షణ తరగతులను మంగళవారం నుండి నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సాదినేని ప్రియాంక ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో 9మంది ఉప సర్పంచులు మరియు 83 మంది వాలు సభ్యులు ఈ శిక్షణ తరగతులకు హాజరుకావాలని ఈనెల 21 వరకు తెలంగాణ పంచాయతీ చట్టం మరియు ఇతర కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. కావున ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులు ఈ శిక్షణా తరగతులకు తప్పకుండా హాజరై పాల్గొంచుకోవాలని ఆమె కోరారు.


# సుహాసినికే "హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్" కిరీటం

**-హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ కాంగ్రెస్ కైవసం**

**-హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా రొంటాల సుహాసిని, వైస్ చైర్మన్‌గా గూడూరు అంజలి**

**-ఎన్నికను బహిష్కరించిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు, గైర్హాజరైన బీజేపీ కౌన్సిలర్లు**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఫిబ్రవరి 16 :** హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా రొంటాల సుహాసిని, వైస్ చైర్మన్‌గా గూడూరి అంజలి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన 16 మంది సభ్యులు,బిఆర్ఎస్ నుండి గెలిచిన 8 మంది, ఇండిపెండెంట్ గా గెలిచిన ఒక సభ్యుడు సమావేశానికి హాజరయ్యారు.మొదట సభ్యులతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఎన్నిక నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బి ఫారంతో చైర్మన్‌గా సుహాసిని, వైస్ చైర్మన్‌గా అంజలి మాత్రమే నామినేషన్లు వేయగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. అనంతరం చైర్మన్,వైస్ చైర్మన్ కూడా ప్రమాణ స్వీకారాలు చేసారు.అధికారులు, కౌన్సిలర్లు కొత్త చైర్మన్,వైస్ చైర్మన్ లను అభినందించారు.ఈ ఎన్నికకు స్పెషల్ అధికారిగా,ప్రిసైడింగ్ అధికారిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి శ్రీధర్ జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు హాజరుకాగా.. తహసీల్దార్ జె నరేందర్,మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ సయ్యద్ హాజరయ్యారు.పోలీసు అధికారులు ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.



**బిఆర్ఎస్ బహిష్కరణ – బీజేపీ గైర్హాజరు**

బిఆర్ఎస్ కౌన్సిలర్లు 8 మంది ప్రమాణస్వీకారోత్సవానికి హాజరయ్యారు. కానీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఇప్పటివరకు అధికార యంత్రాంగం దీనిపై స్పందించలేదని ఆరోపిస్తూ.. వారు ఎన్నిక నుండి వాకౌట్ చేసి వెళ్లిపోయారు.కానీ బిజెపి కౌన్సిలర్లు ఐదుగురు చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికకు గైర్హాజరయ్యారు.మరోరోజు బిజెపి సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది.

**ఎన్నిక ఊహించిందే..**

హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గా రొంటాల సుహాసిని ఎన్నికను అందరూ ముందే ఊహించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు రావడంతో 30 వ వార్డునుండి గెలిచిన సుహాసిని చైర్మన్ కాంగ్రెస్ వర్గాల ద్వారా సమాచారం అందింది.కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన పుల్లా సుహాసిని హుజురాబాద్‌కు చెందిన రొంటాల చొక్కయ్య కోడలు.సుహాసిని ఎం ఫార్మసీ చదివారు.ఆమె భర్త జమ్మికుంట మండలంలో సర్వేయర్‌గా పనిచేస్తున్నారు.ఆమె సోదరుడు పుల్లా కరుణాకర్ పోలీసుశాఖలో డిసిపి హోదాలో ఉన్నారు.ఇక వైస్ చైర్మన్ గా వడ్లూరి శ్రీలేఖను ఎన్నుకుంటారని అందరూ అనుకున్నారు.శ్రీలేఖ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ కుమార్తె.అయితే అనూహ్యంగా సీనియర్ కాంగ్రెస్ నేత వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి స్వామిరెడ్డి కోడలు గూడూరి అంజలిని వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు.

**ఎలాంటి ఉద్రిక్తతలు లేకుండా.. అంతా ప్రశాంతంగా..**

హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఎలాంటి ఉద్రిక్తతలు, ఉత్కంఠ లేకుండా ప్రశాంతంగా జరిగింది. అధికార కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఎన్నికల ఫలితాల అనంతరం వారి పార్టీ నుండి ఎన్నికైన వారితోపాటు ఇండిపెండెంట్ సభ్యుడిని కలుపుకుని మొత్తం 17మందిని క్యాంపుకు తరలించింది.సోమవారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక బస్సులో వారు ఇక్కడి కి చేరుకున్నారు. కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ సూచనల మేరకు చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక జరిగినట్లు తెలుస్తోంది.

**సీనియర్లకు అన్యాయం?**

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి సందమల్ల బాబు, సొల్లు బాబు యాక్టివ్‌గా పనిచేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో సందమల్ల బాబు సతీమణి పుణ్య,సొల్లు బాబు సతీమణి సునీతా ఇద్దరూ గెలుపొందారు.కానీ సుహాసిని నేరుగా కాంగ్రెస్ పార్టీలో చేరి కౌన్సిలర్ టికెట్ పొంది గెలిచి చైర్మన్ అయ్యారు.దీంతో మొదటి నుండి కాంగ్రెస్లో పనిచేస్తున్నవారికి చైర్మన్ పదవి విషయంలో అన్యాయం జరిగిందనే అభిప్రాయం పలువురు వ్యక్తం చేసినట్లు తెలిసింది. అలాగే వైస్ చైర్మన్ పదవి కూడా గూడూరి అంజలి పేరు ప్రతిపాదించారు. ఐతే ఇప్పటికే వారి కుటుంబానికి మార్కెట్ చైర్మన్ పదవి ఉంది.మార్కెట్ చైర్మన్‌గా అంజలి అత్త రాజేశ్వరి స్వామిరెడ్డి ఉన్నారు.ఒకే ఇంటికి రెండు పదవులు ఇచ్చారని ఇది ఎంతవరకు సమంజస మని, వైస్ చైర్మన్ బిసిలకు ఇస్తే బాగుండేదని, చైర్మన్ అభ్యర్థి మహిళ అయినందున పురుషులకు ఇచ్చినా బాగుండేదని పలువురు కార్యకర్తలు వాపోయినట్లు తెలిసింది.ఇదిలా ఉంటే డిప్యూటీ సిఎం నుండి వచ్చిన సిఫార్సు మేరకే చైర్మన్ అభ్యర్థిగా సుహాసిని ఎంపిక జరిగినట్లు ప్రచారం జరుగుతోంది.

**మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తా : కొత్త చైర్మన్ రొంటాల సుహాసిని**

హుజురాబాద్ మున్సిపల్, పట్టణ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని కొత్త చైర్మన్ రొంటాల సుహాసిని అన్నారు. సోమవారం ఎన్నిక అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. తాను ఉన్నత విద్యావంతురాలినని, తనకు సమస్యలపై అవగాహన ఉందన్నారు. ప్రజా సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం అభివృద్ధికి కృషి చేస్తోందని,కౌన్సిలర్లు, ప్రజల సహకారంతో హుజురాబాద్ అభివృద్ధికి ముందుకు వెళ్తామని అన్నారు.తనను చైర్మన్‌గా ప్రతిపాదించిన మంత్రులు పొన్నం ప్రభాకర్,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

**హుజురాబాద్లో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ – హాజరైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ప్రణవ్**

హుజురాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ ఎన్నిక అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ కూడలి వరకు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీకి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ హాజరయ్యారు. చైర్మన్ గా ఎన్నికైన రొంటాల సుహాసిని, వైస్ చైర్మన్ గూడూరి అంజలి, కౌన్సిలర్లు ర్యాలీ హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు మరోసారి కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని నిరూపించాయని, సి ఎం రేవంత్ రెడ్డి పాలనకు అద్దం పట్టాయని అన్నారు. రాబోయే కాలంలో బి ఆర్ ఎస్ కనుమరుగవుతుంది అన్నారు. హుజురాబాద్ లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మున్సిపల్ పీఠం తొలిసారి అప్పగించిన ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులూ, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజురాబాద్‌ను కొట్టేసిన కాంగ్రెస్





**-జమ్మికుంటతో సరిపెట్టుకున్న బిఆర్ఎస్**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ నియోజకవర్గంలో మునిసిపల్ ఎన్నికలు రణ రంగాన్ని తలపించాయి.ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపిలో పోటాపోటీ గా అభ్యర్థులను నిలిపాయి.పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాయి.భారీగా డబ్బులు ఖర్చు చేశాయి.అయితే హుజూరాబాద్‌ను కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకోగా..జమ్మికుంటను గులాబీ పార్టీ కైవసం చేసుకుంది.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ మున్సిపల్ రాజకీయాల్లో చక్రం తిప్పారు.అధికార పార్టీ హుజురాబాద్ను కైవసం చేసుకునేందుకు ప్రణవ్ కృషి చేయగా.. అధికారంలో లేకున్నప్పటికీ.. జమ్మికుంట పీఠంపై గులాబీ జెండా ఎగరవేయడంలో కౌశిక్‌రెడ్డి సఫలీకృతు డయ్యాడు.హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ 16స్థానాలు గెలుచుకోగా .. గులాబీపార్టీ 8స్థానాలకే పరిమితమైంది. జమ్మికుంటలో కాంగ్రెస్ పది స్థానాలు దక్కించుకోగా గులాబీ పార్టీ 12 స్థానాలు కైవసం చేసుకుంది. హుజురాబాద్ మునిసిపల్ చైర్మన్గా రొంటాల సుహాసిని,వైస్ చైర్మన్‌గా గూడూరు అంజలి ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా మొలుగూరి దిలీప్,వైస్ చైర్మన్‌గా ముంతాజ్ అలీమహమ్మద్ ప్రమాణ స్వీకారం చేశారు.అయితే మున్సిపల్ చైర్మన్‌కు కావలసిన మరో మూడు స్థానాలు తక్కువ కావడంతో ఇండిపెండెంట్‌లను గులాబీ పార్టీలో చేర్చుకొని చైర్మన్గా చేయడం గమనార్హం. అయితే మొదటిసారి హుజరాబాద్ మునిసిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం గమనార్హం. సర్పంచ్ ఎన్నికల్లోను మూడు ప్రధాన పార్టీలు పోటీపడి పని చేశాయి. తాజాగా మున్సిపల్ ఎన్నికల్లోను అదే పరిస్థితి ఏర్పడింది. జమ్మికుంట హుజురాబాద్ రెండు మున్సిపాలిటీలలో బిజెపి ఐదేసి సీట్లు కైవసం చేసుకుంది. రెండు పార్టీలు తమ అభ్యర్థుల క్యాంపులతో రక్తి కట్టించాయి. ఆధిపత్యం కోసం పోరాడాయి. అయితే ఇక్కడ గులాబీ పార్టీ బలంగా ఉన్నప్పటికీ ఎదురొడ్డి పోరాడాల్సి వచ్చింది. అయితే ఎక్కడ లోపం జరిగింది? ప్రచారంలోనా? లేక పాత అభ్యర్థులకే టికెట్లు ఇవ్వడంతో ఈ పరిస్థితి తలెత్తిందా? లేక రాష్ట్రంలో అధికారం ఉన్నందున కాంగ్రెస్ పార్టీకి ఓటేశారా? అన్న విషయమై స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. స్థానిక ఎమ్మెల్యే పై జనాల్లో వ్యతిరేకత ఏమైనా ఉందా? ఉంటే అది ఈ ఎన్నికల్లో పని చేసిందా? దాన్ని అధిగమించడానికి ఎమ్మెల్యే ఏం చేయాలి? అన్న అంతర్గత చర్చ కూడా పార్టీలో జరుగుతున్నట్టు తెలుస్తోంది. జరుగుతున్న తప్పులను సరిదిద్దుకొని రాబోయే ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికల్లో ముందుకు పోయే విధంగా.. ప్రధాన పార్టీలు వ్యూహం సిద్ధం చేస్తున్నాయి.


# ఉత్సవాలను విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 16 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసిన వారందరికీ పేరున పేరున ధన్యవాదాలు అని గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జాగరణ ను దృష్టిలో పెట్టుకొని ఆలయం ప్రహరి గోడ చుట్టూ వీధిదీపాలను సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఎన్నడు లేని విధంగా సర్పంచ్ కుమారస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటులను భారీ ఎత్తున నిర్వహించారు. అర్ధరాత్రి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తుల కొరకు తీర్థప్రసాదాలైన సిరా, షావాలు, పాయసం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. విజయవంతం చేయడంలో కీలకపాత్ర వహించిన పోలీసులకు వివిధ పార్టీల నాయకులకు ప్రజాప్రతినిధులకు పాత్రికేయులకు సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామిలు ధన్యవాదాలు తెలిపారు.



## దేవతమూర్తులను పురవీధుల గుండా ఊరేగింపు

**-మొక్కులు చెల్లించుకున్న భక్తులు**



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 16 :** వీణవంక మండల కేంద్రంలో పురాతనమైన శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోత్సవాలు నడుమ వేడుక జరిగింది. సోమవారం మహా అన్న ప్రసాదం నిర్వహించారు.సాయంత్రం దేవతామూర్తులను పురవీధుల గుండా ఊరేగింపు కోలాట బృందాలతో నిర్వహించారు. ఈ వేడుకను భక్తులు ఆదిత్య సంఖ్యలో పాల్గొని వీక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, చైర్మన్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్) ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.